ఎబిఎస్‌వికెలో

నేడు ఉచిత గుండె వైద్య శిబిరం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

బాలలకు సంబంధించిన గుండె వ్యాధులకు ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఉదయం మెంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రం (సుందరయ్య భవనం)లో నిర్వహించనున్నారని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వసుధ ఫౌండేషన్ వారి సహకారంతో విజయవాడ ఆంధ్రా హాస్పిటల్‌కు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణులు కె.విక్రమ్ (ఇంటర్ వెన్షనల్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్) 15 ఏళ్ల లోపు వయసు ఉన్న పిల్లలను పరిశీలించి, 2డి ఎకో పరీక్షలు నిర్వహించి ఉచిత వైద్య చికిత్సలు అందిస్తారన్నారు. ఈ వైద్యశిబిరాన్ని భీమవరం పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

కొల్లేరుపై కుయుక్తులు..!

- ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలోకి 89 గ్రామాలు
- ఆయా గ్రామాల్లో సభలు నిర్వహించకుండానే నివేదికలు
- తూతూమంత్రంగా మండల కేంద్రాల్లో సభలతో సరి
- 26 నిబంధనలపై ప్రజలకు స్పష్టత ఇవ్వని దుస్థితి
- జోన్ ఏర్పాటైతే కొల్లేరు చుట్టుపక్కల ప్రాంతాలకు పెనుదెబ్బ
- 30న రౌండ్‌టేబుల్ సమావేశం, ఆందోళనలకు జనం సమాయత్తం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కొల్లేరుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుయుక్తులు పన్నాయి. కొల్లేరును మూడో కాంటూరుకు కుదిస్తామన్న హామీని తుంగలోకి తొక్కి ఎకో సెన్సిటివ్ జోన్‌ను తెరపైకి తెచ్చాయి. ఈ జోన్ ఏర్పాటైతే ఐదో కాంటూరుకుపైన ఉన్న 89 గ్రామాలు అభయారణ్యం పరిధిలోకి వెళ్లిపోనున్నాయి. అదే జరిగితే ఆయా గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా దెబ్బతిని అక్కడి ప్రజల జీవనం దుర్భరంగా మారనుంది. ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటుపై కొల్లేరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. జోన్ ఏర్పాటుపై అధికారులు వ్యవహరిస్తున్న తీరు చర్చనీయాంశంగా మారింది. ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు సంబంధించి ఈ నెల 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ రెండు రోజులపాటు ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో అధికారులు హడావుడి చేశారు. ఎకోసెన్సిటివ్ జోన్ పరిధిలోకి నిడమర్రు, ఉంగుటూరు, దెందులూరు, ఏలూరు, పెదపాడు, కైకలూరు, మండవల్లి, ఆకివీడు మండలాల పరిధిలో 89 గ్రామాలు వస్తున్నట్లు అధికారులు తెలిపారు. నిబంధనల ప్రకారం ఈ గ్రామాలన్నింటిలోనూ గ్రామసభలు నిర్వహించి సెన్సిటివ్ జోన్‌పై ప్రజాభిప్రాయ సేకరణ చేయాలి. అధికారులు మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల కేంద్రాల్లో మాత్రం రెండు రోజులు గ్రామసభలు నిర్వహించి మమ అన్పించారు. ఆ సభలను కూడా పెద్దగా జనం లేకుండా ముగించేశారనే విమర్శలున్నాయి. పలు గ్రామాల్లో కొంతమంది జనంతో ఫొటోలు దిగి అదే ప్రజాభిప్రాయ సేకరణ కింద పంపినట్లు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా ఎకోసెన్సిటివ్ జోన్‌పై కుయుక్తులు పన్నినట్లు తెలుస్తోంది. మూడో కాంటూరు కుదింపు హామీ మరిచి, ఐదోకాంటూరుకుపైన పది కిలోమీటర్ల మేర ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టడంపై ప్రజల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంటోంది.

ఆందోళనకు జనం సమాయత్తం

కొల్లేరు ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటైతే 26 నిబంధనలు అమలు కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. సెన్సిటివ్ జోన్ పరిధిలోకి వచ్చే 89 గ్రామాల్లో రోడ్ల వెడల్పు చేయడం నిలిచిపోతుంది. పరిశ్రమలు ఏర్పాటు చేయకూడదు. తాగునీటి బోర్లు వేయకూడదు. మట్టి తవ్వకాలపై నిషేధం వంటి పలు నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ నిబంధనల గురించి అక్కడి ప్రజలకు అధికారులు ఏమాత్రమూ అవగాహన కల్పించలేదు. ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటైతే ఎటువంటి మార్పులు ఉంటాయో కూడా అక్కడి ప్రజలకు తెలియనీయకుండా ముందుకు సాగుతున్నారు. దీంతో ఎకోసెన్సిటివ్ జోన్ ఏర్పాటును అక్కడి ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీ పోరాటాలకు సైతం జనం సమాయత్తమవుతున్నారు. ఈ నెల 30న ఏలూరులో ఎకోసెన్సిటివ్ జోన్‌పై సిపిఎం ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరగనుంది. సెన్సిటివ్ జోన్ పరిధిలోకి వచ్చే గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా దీన్ని వ్యతిరేకిస్తూ పంచాయతీల్లో తీర్మానాలు చేయాలన్న ఆలోచనలు జరుగుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరును తీవ్రంగా ప్రతిఘటించేందుకు పార్టీలకు అతీతంగా ప్రజాప్రతినిధులు సైతం రంగంలోకి దిగే పరిస్థితి కన్పిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వాలు కొల్లేరు ఎకోసెన్సిటివ్ జోన్ ఆలోచనను విరమించుకుంటే మంచిదని, లేకపోతే పోరాటం తప్పదని అక్కడి ప్రజలు హెచ్చరిస్తున్నారు.

స్పందన అర్జీలు నాణ్యతతో పరిష్కరించాలి

కలెక్టర్ ప్రశాంతి

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

'స్పందన'లో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో అర్జీదారుడు సంతృప్తి చెందేలా నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో సోమవారం జిల్లాస్థాయి స్పందన నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి కలెక్టర్ పి.ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ శివన్నారాయణరెడ్డి, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ కె.సంగీత్ మాధూర్, డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ఎస్.వేణుగోపాల్, హౌసింగ్ పీడీ డాక్టర్ ఆర్‌సి.ఆనంద్‌కుమార్, డిఎస్‌పి బి.శ్రీనాథ్ ప్రజల నుంచి 192 అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలో పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో డిపిఒ జివికె.మల్లికార్జునరావు, డిఎస్‌పి బి.శ్రీనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబరు మేళం దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి 23 ఫిర్యాదులు అందాయని ఎస్‌పి యు.రవిప్రకాష్ తెలిపారు. ఎక్కువగా వరకట్న వేధింపులు, సరిహద్దుల ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి ఎస్‌పి ఫిర్యాదులను సేకరించారు. ఫిర్యాదులను వేగవంతంగా విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని ఆయా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్‌పి, విప్

డిసెంబర్‌లో భీమవరం రానున్న సిఎం

విద్యాదీవెన నిధులు విడుదల చేయనున్న జగన్

ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్‌పి, విప్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి డిసెంబర్ మొదటి వారంలో భీమవరం రానున్నారు. విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్‌కు సంబంధించిన విద్యాదీవెన పథకం కింద సొమ్మును భీమవరంలో బహిరంగ సభ నుండి బటన్ నొక్కి విడుదల చేయనున్నారు. ముఖ్యమంత్రి జగన్ పర్యటన ఖరారు కావడంతో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి యు.రవిప్రకాష్, విప్ గ్రంధి శ్రీనివాస్ సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. హెలీప్యాడ్ కోసం బివి.రాజు కళాశాలలోని గ్రౌండ్‌ను, అదే రోడ్డులో ఉన్న ఆంజనేయస్వామి గుడి వెనుక మరో స్థలాన్ని పరిశీలించారు. బహిరంగ సభకు బైపాస్ రోడ్డులోని ఒక స్థలాన్ని వారు పరిశీలించారు. రూట్‌మ్యాప్‌కు సంబంధించిన వివరాలను సిఎంఒకు పంపారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో భీమవరం వచ్చారన్నారు. ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత అధికారికంగా జరిగే ఈ పర్యటనను విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లూ చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రామసుందర్‌రెడ్డి, డిఎస్‌పి బి.శ్రీనాథ్, ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, వివిధ శాఖల అధికారులు, పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

'ఆడుదాం ఆంధ్రా'ను విజయవంతం చేయాలి

15 నుండి క్రీడాపోటీలు ప్రారంభం: కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

'ఆడుదాం ఆంధ్రా' క్రీడోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆమె జాయింట్ కలెక్టర్, నోడల్ అధికారి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డితో కలిసి 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమ సమాచారం, మస్కట్ లోగో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన యువత క్రీడల్లో పాల్గొనేందుకు ప్రోత్సహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా క్రీడల పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. శారీరక, మానసిక దృఢత్వం, ఆనందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతిని

పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్, జెసి, అధికారులు

విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. పురుషులు, మహిళల కోసం ఐదు విభాగాల్లో వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నారు. క్రీడాకారులు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నివాసం ఉండాలన్నారు. పోటీల్లో ఎలాంటి చిన్న పొరపాట్లూ జరగకుండా అధికారులు, స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ శివన్నారాయణరెడ్డి, ట్రెయినీ డిప్యూటీ కలెక్టర్ కానాల సంగీత్ మాధుర్, డిపిఒ జివికె.మల్లికార్జునరావు, డిఎస్‌పి బి.శ్రీనాథ్, హౌసింగ్ పీడీ డాక్టర్ ఆర్‌సి.ఆనంద్‌కుమార్, చీఫ్ కోచ్ డాక్టర్ ఎం.దుర్గారావు పాల్గొన్నారు.

వృద్ధులను ఆదరించాలి : మాజీ మంత్రి పితాని

ప్రజాశక్తి - పోడూరు

నిరాదరణకు గురైన వృద్ధులను ఆదరించాలని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని వేడంగిపాలెంలో ఉన్న విశ్వ మానవ వేదిక ప్రధాన కార్యాలయాన్ని మాజీ ఎంఎల్‌ఎ సిహెచ్.సత్యనారాయణమూర్తి (బాబ్జి), మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఎ డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో విశ్వ మానవ వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయమని కొనియాడారు. విశ్వ మానవ వేదిక అధ్యక్షులు మల్లుల సురేష్‌ను ప్రముఖులంతా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డ్ మెంబర్ మేకా శేషుబాబు, వైసిపి పాలకొల్లు ఇన్‌ఛార్జి గుడాల గోపీ, జెడ్‌పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు, యడ్ల తాతాజీ, సర్పంచి చెల్లుబోయిన శారద, మాజీ సర్పంచి యర్రంశెట్టి పద్మారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి పితాని సత్యనారాయణ

యలమంచిలిలో బైక్ ర్యాలీ

'లోకేష్ పాదయాత్రతో జగన్ వెన్నులో వణుకు'

ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి - పాలకొల్లు

లోకేష్ యువగళం యాత్ర తిరిగి ప్రారంభం కావడంతో జగన్ వెన్నులో వణుకు పుడుతోందని ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్ర సోమవారం కోనసీమ జిల్లా రాజోలు మండలం పొదలాడ నుంచి ప్రారంభమైంది. యాత్రలో పాల్గొన్న ఎంఎల్‌ఎ మీడియాతో మాట్లాడారు. లోకేష్ యువగళం పాదయాత్రలో రైతులు, కార్మికులు, యువత, మహిళలు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేందుకు తరలి వచ్చారన్నారు. రాష్ట్రంలో జగన్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకతతో ఉన్నారన్నారు.

తాడేపల్లిగూడెం : యువగళం పాదయాత్రకు మద్దతుగా టిడిపి తాడేపల్లిగూడెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి వలవల బాబ్జి ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు కార్ల ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు పరిమి రవికుమార్, పెంటపాడు అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, పాతూరి రాంప్రసాద్ చౌదరి, దాసరి అప్పన్న, పోతుల అన్నవరం పాల్గొన్నారు.

యలమంచిలి : యాత్రకు సంఘీభావంగా పాలకొల్లు ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు టిడిపి శ్రేణులతో కలిసి మోటార్ సైకిల్ ర్యాలీగా చించినాడ ఆంజనేయస్వామి విగ్రహం నుంచి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్రలో రైతులు, కార్మికులు, యువత, మహిళలు, ఉద్యోగులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేందుకు తరలి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడిచెట్టి పెద్దిరాజు, ఆరిమిల్లి రామ శ్రీనివాస్, బొప్పన హరికిషోర్, పీతల శ్రీనివాస్, కొండేటి నరేష్, రుద్రరాజు సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

తణుకు : మాజీ ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ర్యాలీని ఎంఎల్‌ఎ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ పాదయాత్రతో వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు.

రూ.61 కోట్లతో 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రం

నేడు వర్చువల్‌గా సిఎం జగన్‌చే శంకుస్థాపన

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని సరిపల్లి వద్ద ట్రాన్స్మిషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ ఆధ్వ ర్యంలో సుమారు రూ.61 కోట్ల అంచనా వ్యయం తో నిర్మించనున్న 132/33 కెవి విద్యుత్ ఉప కేంద్రానికి మంగళవారం ఉదయం 10.30 గంటలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నారు. గణపవరం వరదరాజ పురం 33/11 కెవి విద్యుత్ కేంద్రం వద్ద సభా వేదికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, స్థానిక ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు), ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొనున్నారు.

జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో శైలజ ప్రతిభ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఖాదీ మహోత్సవ్ జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని గిద్దా లక్ష్మీనాగశైలజ ద్వితీయ బహుమతి సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా ఈ పోటీలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శైలజను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకమిటీ సభ్యులు అభినందించారు.

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కనకరత్నమాలకు అవార్డులు

ప్రజాశక్తి - ఆచంట

భీమలాపురం గ్రామానికి చెందిన వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు, డిప్యూటీ గవర్నర్ కొత్త కనకరత్నమాల బెస్ట్ డిప్యూటీ గవర్నర్, బెస్ట్ క్లబ్, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డులు అందుకున్నారు. నిడదవోలు జిల్లా కాన్ఫరెన్స్‌లో నిర్వహించిన సమావేశంలో జిల్లా గవర్నర్ కృష్ణమూర్తి చేతుల మీదగా ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా వాకర్స్ క్లబ్ తరపున ఈ అవార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను పలువురు కొనియాడారు. ఆమెను వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ సుంకర రవీంద్రనాథ్, విశాఖ మాజీ ప్రెసిడెంట్ నేతాజీ సుబ్బారెడ్డి, మురళీమోహన్‌రావు, సిహెచ్.సీతారామయ్య అభినందించారు.

అవార్డు అందుకుంటున్న కనకరత్నమాల

సమస్యల పరిష్కారానికి గడపగడపకూ మన ప్రభుత్వం

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంఎల్‌ఎ వాసుబాబు

ప్రజాశక్తి - గణపవరం

గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి గడపగడపకూ మన ప్రభుత్వం ఉపయోగపడుతుందని ఉంగుటూరు ఎంఎల్‌ఎ పుప్పాల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కోమర్రులో నిర్వహించిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రామానికి గ్రామ సర్పంచి కేశవరపు శైలజ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వాసుబాబు ప్రతి ఇంటికి వెళ్లి స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.జ్యోతిర్మయి, జెడ్‌పిటిసి సభ్యులు దేవవరపు సోమలక్ష్మి, మండల పరిషత్ అధ్యక్షులు దండు వెంకటరామరాజు, వైసిపి నాయకులు వడ్డీ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్దరాజు రామం ఆశయ సాధనకు కృషి

నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

ప్రజాశక్తి - పాలకొల్లు

ఉద్దరాజు రామం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఘనమైన నివాళి అని సిపిఎం సీనియర్ నాయకులు వలవల శ్రీరామమూర్తి అన్నారు. పాలకొల్లు సిపిఎం కార్యాలయంలో రామం వర్ధంతి సభ సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలూమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ మాట్లాడుతూ రామం ఆలిండియా రైతు నాయకులుగా, ఎంపీగా ఎనలేని సేవలందించారన్నారు. పలుమార్లు జైలు జీవితం అనుభావించారని, ఇంగ్లీష్ మీద మంచి పట్టున్న వ్యక్తి అని అన్నారు. నేడు ఎంఎల్ఎ, ఎంపీలు ఎంతో ఆర్భాట జీవితం గడుపుతున్నారని, ఆయన సాధారణ జీవితం గడిపారని, రామం జీవితం యువత ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్, టి.గంగరాజు, డి.అజయ్, వై.కృష్ణారావు, ఎస్.పురుషోత్తమ, పి.సాంబశివరావు, యాకల రాములు పాల్గొన్నారు.

ప్రతి కళాశాలలో ఎలక్టోరల్ క్లబ్‌ల ఏర్పాటు

ఆర్‌డిఒ కె.చెన్నయ్య

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఓటు హక్కు నమోదుతో పాటు ప్రతిఒక్కరూ ఓటు వినియోగించుకోవాలని తాడేపల్లిగూడెం ఆర్‌డిఒ కె.చెన్నయ్య తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి కళాలశాలలోను ఎలెక్టోరల్ క్లబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సోమవారం పట్టణంలో ఓటు హక్కుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ గోపాలరావు, మండల ప్రత్యేకాధికారి దుర్గేష్, ఎంపిడిఒ ఎం.విశ్వనాథ్, విద్యార్థులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్పయాత్రను జయప్రదం చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని కలెక్టర్ పి.ప్రశాంతి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో వివిధ మండలాల్లో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ప్రతిరోజు ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు షెడ్యూల్లో తెలిపిన గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తెలియజేయడంతో పాటు, ఇప్పటికే లబ్ది పొందిన వారి నుంచి అభిప్రాయ సేకరణ తీసుకున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం భీమవరం మండలంలోని జొన్నలగరువు, నరసాపురం మండలంలోని కె.బేత పూడి, తాడేపల్లిగూడెం మండలం నీలాద్రిపురంలోను, మధ్యాహ్నం నుంచి భీమవరం మండలం యనమదుర్రు, నరసాపురం మండలం కొప్పర్రు, తాడేపలిగూడెం కడియద్దలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

గుండెపోటుతో ప్రధానోపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి - మొగల్తూరు

మొగల్తూరు పంచాయతీ పరిధి పెద్ద గొల్లగూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దిగమర్తి శ్రీనివాస్ (55) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, ఒక కుమారుడు కలరు. ఆయన స్వగ్రామం ఆచంట. ప్రస్తుతం మొగల్తూరులో నివాసం ఉంటున్న శ్రీనివాస్‌కు ఆదివారం రాత్రి గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. శ్రీనివాస్ మృతికి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కైలా సుబ్బారావు, సర్పంచి పడవల మేరీ, ఉప సర్పంచి బోణం నరసింహరావు, యుటిఎఫ్ సంఘ అధ్యక్షుడు అంగర మురళీధర్, నాయకులు సిహెచ్.శ్రీనివాస్, కొల్లాటి బ్రహ్మయ్య, ధర్మారావు, చింతపల్లి కృష్ణమోహన్, సిహెచ్.ప్రకాష్ సంతాపం తెలిపారు.

శ్రీనివాస్ (ఫైల్‌ఫొటో)

బహుమతులు అందిస్తున్న ఎంఎల్ఎ శ్రీరంగనాథరాజు

మార్టేరులో బాస్కెట్‌బాల్ క్రీడాపోటీలు

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

మార్టేరు ఎస్‌విజిహెచ్ హైస్కూల్ మైదానంలో సోమవారం బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు బహుమతులు అందించారు. మార్టేరు ఎస్‌విజిహెచ్ హైస్కూల్ మైదానంలో బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనసమారాధన కార్యక్రమానికి ఎంఎల్ఎ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు ఎంఎల్ఎ శ్రీరంగనాథరాజు బహుమతులు అందించారు. తొలుత కార్తీక సోమవారం పురస్కరించుకుని నత్తా రామేశ్వరంలో పార్వతి సమేత శ్రీరామలింగేశ్వరస్వామి, జుత్తిగ శ్రీ ఉమావాసుకి రవి సోమేశ్వరస్వామి వార్లను ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఆశ్వీరచనాలు పలికి స్వామి వారి తీర్థప్రసాదం అందించారు. యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్వహణ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్టేరు సర్పంచి మట్టాకుమారి, ఉప సర్పంచి కర్రి వేణుబాబు, బాస్కెట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్తి సుబ్బన్న, కార్యదర్శి కర్రి కృష్ణారెడ్డి, వైసిపి మండల మహిళా అధ్యక్షురాలు కర్రి అనురాధ పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో రాజ్యాంగ ఆమోద దినోత్సవం

పాలకొల్లు :భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా పాలకొల్లు న్యాయస్థానంలోని న్యాయశాఖ ఉద్యోగులు ఎపి హైకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం రాజ్యాంగంపై ప్రమాణం చేశారు. అనంతరం పాలకొల్లు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయస్థానం ఆధ్వర్యంలో జాతీయ న్యాయదినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న పాలకొల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు తలుపుల శ్రీనివాసరావు మాట్లాడుతూ చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు. స్థానిక ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ న్యాయవాది జివి.సుబ్బారావు హాజరై మాట్లాడారు. రాజ్యాంగం స్ఫూర్తిగా విఘాతం కలగకుండా వాటిని కాలానుగుణంగా సవరించుకోవాలన్నారు. కళాశాల ఛైర్మన్ కెవిఆర్.నరసింహరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత పౌరులదేనన్నారు. ఎడ్యుకేషన్ అడ్వైజర్ సీతారామరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల నైతిక స్థితులను పెంపొందించగలరన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం మానవ హక్కులకు ఒక వేదిక అని కాలానుగుణంగా మారుతున్న పరిస్థితులకు రాజ్యాంగాన్ని సవరించుకుంటూ ఉత్తమ జీవన విధానాన్ని అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది శ్రీనివాస్, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు కె.రాంబాబు, టి.రాధామాధవి, వి.శ్యామ్యూల్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అధ్వానంగా పాలకొల్లు రైల్వే గేటు రోడ్డు

వాహనదారుల అవస్థలు ... పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు రైల్వే గేటు వద్ద ప్రధాన రోడ్డు చెరువులా మారింది. దీంతో పాలకొల్లు-భీమవరం రోడ్డుపై ప్రయాణం నరకంగా మారింది. మున్సిపల్ అధికారులు రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్ నిర్మించకపోవడంతో ఆర్అండ్‌బి రోడ్డు అధ్వానంగా తయారైంది. పట్టణంలో ఇలాంటి రోడ్లు చాలానే ఉన్నాయి. పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్డు చెరువులా మారింది. ఇక్కడ తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుని ప్రజలు, వాహనదారులు క్షతగాత్రులై ఆసుపత్రిపాలవుతున్నారు. అయినా పాలకులు, అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

ధ్వంసమైన పాలకొల్లు - భీమవరం రోడ్డుకు గ్రావెల్‌తో మరమ్మతులు చేశారు. వర్షం కురిసిన సమయంలో బురదగా మారి ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైల్వే గేటు వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొంది. తారుతో మరమ్మతులు చేయకుండా పురాతన గ్రావెల్‌తో చేస్తున్నా జిల్లా అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అధ్వానంగా ఉన్న పాలకొల్లు రైల్వే గేటు వద్ద రోడ్డు

డిజిటల్ బాటలో భారతీయ జీవిత బీమా సంస్థ

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు జీవిత బీమా శాఖలో ఆధునిక ఆర్థిక లావాదేవీల పోకడలో భాగంగా డిజిటల్ లావాదేవీలను జరిపేందుకు ఒక అడుగును ముందుకేసింది. ఇటీవల కొత్త డైనమిక్ పిఒఎస్ స్వైపింగ్ యంత్రాన్ని వాడుకలోకి తెచ్చారు. పాలసీదారులు, ఏజెంట్ మిత్రులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని, యుపిఐ ఫోన్‌పే, గూగుల్ పే, పేటీఎమ్, డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డులను ఉపయోగించి పాలసీలకు బ్రాంచ్ ఆఫీసులో పాలసీ వాయిదాలు చెల్లించవచ్చని బ్రాంచ్ మేనేజర్ రఘుకుమార్ తెలిపారు. దీనివల్ల పెద్ద మొత్తంలో నగదును స్వయంగా తీసుకెళ్లిన అవసరం లేదన్నారు. ప్రజలకు భవిష్యత్‌లో మరిన్ని ఇతర లావాదేవీలకు కూడా ఈ సౌకర్యాన్ని దశలవారీగా అమలు చేస్తామని తెలిపారు.

నేడు ఓటర్లకు అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - గణపవరం

మండల కేంద్రమైన గణపవరంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఉంగుటూరు నియోజకవర్గ ఓటర్లకు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తహశీల్దార్ పమ్మిలక్ష్మి చెప్పారు. అనంతరం స్థానిక డిగ్రీ కాలేజీలో నియోజకవర్గ స్థాయి రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపిడిఒ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, వ్యాయామం చేయాలని, ఇటీవల కాలంలో జిమ్‌ పేరిట వ్యాయామ కేంద్రాలు ఉన్నాయని, బ్రూస్ లీ దానికి స్ఫూర్తి అని, బ్రూస్ లీ అమెరికాలో జన్మించిన ఈ వ్యాయామ ప్రక్రియలో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర బాడీ బిల్డింగ్ అసోసియేషన్ కార్యదర్శి బి.శ్రీనివాస్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో బ్రూస్ లీ జయంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మన జిల్లాలో జిమ్‌లో సుమారు పది వేల మంది శిక్షణ పొందుతున్నారని, భీమవరం నుంచి ఏలూరు వరకు ఎంతో మంది రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించారని చెప్పారు. బార్ అసోసియేషన్ సభ్యులు ఉండపల్లి రమేష్‌నాయుడు, ప్రజా నాట్యమండలి జిల్లా నాయకులు ఎకెఆర్.చాన్‌బాషా, బ్రూస్ లీ జీవిత చరిత్ర గురించి వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగ సాయి మాట్లాడుతూ 1998లో భీమవరంలో జిమ్ సెంటర్ వ్యవస్థ ప్రారంభించారన్నారు. అనంతరం జిమ్ సెంటర్ అధినేత శ్రీనివాస్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గజ్జ హరి, షేక్ అక్బర్, పి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వైసిపి హయాంలో అన్ని సామాజిక తరగతులకు ప్రాధాన్యత

ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మంగరాజు

ప్రజాశక్తి - భీమవరం

14 ఏళ్ల అధికారంలో ఉన్న టిడిపి అన్ని సామాజిక తరగతులను విస్మరించిందని, వైసిపి ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో తగిన ప్రాధాన్యత ఇచ్చిందని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, జిల్లా ఎస్‌సి, ఎస్‌టి మోనిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ చీకటిమిల్లి మంగరాజు అన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిఎం జగన్ అధికారంలోకొచ్చిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, కాపు లకు పెద్దపీట వేశారన్నారు. ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి, శాసనసభ స్పీకర్, శాసనమండలి ఛైర్మన్, మంత్రుల పదవులు ఇచ్చారన్నారు. 14 ఏళ్ల అధికారంలో ఉన్న టిడిపి ఈ సామాజిక తరగతి ఎదుగుదలకు పాటుపడిందని విమర్శించారు. టిడిపి, బిజెపి, జనసేన పార్టీలు సింగిల్‌గా పోటీ చేసి గెలిచి అధికారంలోకొస్తే విజయవాడ నడిబొడ్డున తాను గుండు గీయించుకుని రాజకీయాలకు స్వస్తి పలుకుతానని సవాల్ విసిరారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్‌సి, ఎస్‌టి మానిటరింగ్ కమిటీ సభ్యులు పొన్నమండ బాలకృష్ణ, చవ్వాకుల భరత్, చీర సునీల్‌బాబు, బిరద సందీప్ పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు తప్పనిసరి

ఆచంట (పెనుమంట్ర) :18 ఏళ్ల నిండిన యువత తమ ఓటు హక్కును నమోదు చేయించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పెనుమంట్ర సర్పంచి తాడిపర్తి ప్రియాంక అన్నారు. పెనుమంట్ర పంచాయతీ కార్యాలయంలో ఓటు హక్కుపై మండల పరిషత్, రెవెన్యూ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై విద్యార్థులు, మండల స్థాయి అధికారులతో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును యువత నమోదు చేసుకుని మంచి నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. ఎంపిడిఒ పి.పద్మజ మాట్లాడుతూ సచివాలయం, దగ్గరలో ఉన్న బిఎల్ఒల వద్ద తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ సర్పంచి భూపతిరాజు వెంకట శ్రీనివాసరాజు, తహశీల్దార్ దండు అశోక్‌వర్మ, ఇఒపిఆర్‌డి రాంప్రసాద్ పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో

I.P. No. 14/2011

Between:

పిటీషనరు: చిట్టూరి సుబ్బారావు

AND

రెస్పాండెంట్లు:

1) గుణ్ణం భాగ్యలక్ష్మి (died)
2) మేడపాటి ధనారెడ్డి

Proposed Respondents of Deceased 1st Respondent

3) పువ్వాడ సత్యన్నారాయణ, S/o. నారాయణమూర్తి, 60 సంIIలు, హిందు, పురుషుడు, వ్యాపారము, ముత్యాలవారి వీధి, పెద్ద వినాయకుని గుడి దగ్గర, వేల్పూరు, తణుకు JCJ.
4) పువ్వాడ మురళీకృష్ణ, S/o. సత్యన్నారాయణ, 35 సంIIలు, హిందు, పురుషుడు, ఉద్యోగము, సత్యన్నారాయణ గుడి వీధి, వేల్పూరు, తణుకు JCJ.

పై నెంబరు గ్రంథములో 1వ రెస్పాండెంటు చనిపోయినందున ఆమెకు వారసులు అయిన 3, 4 వారలను I.P. నందు 3, 4 రెస్పాండెంట్లుగా జేర్పించవలసినదిగా దాఖలు చేసిన I.A. 11/2023 నందు Abatement ను Setaside చేయించమని దాఖలు చేసిన I.A 10/2023 నందు పిటీషను Reopen చేయించవలసినదిగా దాఖలు చేసిన I.A. 9/23 నందు మరియు L.R పిటీషను దాఖలు చేయించుకొనుటలో జరిగిన 166 రోజులు Delay ను condone చేయించమని దాఖలు చేసిన I.A. 8/2023 నందు 3, 4 Proposed Respondents అయిన మీకు Substitute of Service ద్వారా నోటీసు అమలు నిమిత్తము **ది. 11-12-2023 సంIIరం తేదీనకు వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గంII 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడలమీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order//

రాయసం రామభద్రుడు
పిటీషనరు తరుపు అడ్వకేట్, తణుకు

కెపి.పాలెం బీచ్ ప్రాంతంలో భారీ అన్నసమారాధన

మొగల్తూరు:మండలంలోని కెపి.పాలెం బీచ్ ప్రాంతంలో ఉన్న రుక్మాబాయి సమేత పాండురంగ స్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం భారీ అన్న సమరాధన చేశారు. ఆలయ 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని అందే రంగారావు కృష్ణవేణి దంపతులు వారి కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పాండురంగ హోమం పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు సముద్రుడికి విష్ణు హారతి ఇచ్చారు.

కాళ్ల : కాళ్లకూరులో పార్వతి సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా సోమవారం దాతల సహకారంతో అన్న సమారాధన నిర్వహించారు. గ్రామస్తులతో పాటు, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు పాల్గొన్నారు. మొదటి సోమవారం చేకూరి పుల్లంరాజు ఆర్థిక సహకారంతో అన్న సమారాధన నిర్వహించామని ఆలయ ఇఒ ఎవి.సత్యనారాయణరాజు తెలిపారు. రెండో సోమవారం వేగేశ్న ఆదిత్యకుమార్‌రాజు, గాదిరాజు వినోద్‌వర్మ, దండు సత్తిరాజు మనవళ్ల ఆర్థిక సహకారంతో అన్న సమారాధన నిర్వహించామన్నారు. మూడో సోమవారం కొప్పర్తి కుటుంబం ఆర్థిక సహకారంతో అన్నసమారాధన నిర్వహిస్తామన్నారు. నాలుగో సోమవారం గ్రామస్తుల ఆర్థిక సహకారంతో అన్న సమారాధన నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాల నాగరాజు, పి.కుమార్ రాజు, వేగేశ్న ప్రకాష్‌వర్మ పాల్గొన్నారు.

శివాలయాల్లో ప్రసాద వితరణ

మొగల్తూరు : మండలంలోని గ్రామాల్లో ఉన్న శివాలయాల్లో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్తీక పౌర్ణమి, కార్తీకమాసం రెండో సోమవారం కావడంతో యాత్రికులు ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మొగల్తూరులోని భ్రమరాంబ సమేత వన మల్లికార్జునస్వామి, పార్వతీ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా ఆలయపరంగా ప్రసాద వితరణ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

పల్లాలమ్మ ఆలయ పున:నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - కాళ్ల

పెదఅమిరం గ్రామ దేవత పల్లాలమ్మ ఆలయ పున:నిర్మాణ పనులను గ్రామ సర్పంచి డొక్కు సోమేశ్వరరావు సోమవారం పరిశీలించారు. దాతల సహకారంతో ఆలయ పున:నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే స్లాబ్ నిర్మాణ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి యిర్రింకి పద్మనాభం, మాజీ ఉప సర్పంచి కోరా రామ్మూర్తి, వేగేశ్న జయరామకృష్ణంరాజు, కతారి నరసింహరాజు, జవ్వాది సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సర్పంచి సోమేశ్వరరావు

వాకర్స్ క్లబ్ పాలకొల్లుకు విశిష్ట పురస్కారాలు

ప్రజాశక్తి - పాలకొల్లు

క్లబ్ తరపున సమాజానికి అందిస్తున్న విశిష్ట సేవలకు పాలకొల్లు వాకర్స్ క్లబ్‌కు బెస్ట్ క్లబ్, బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ సెక్రటరీ అవార్డులు లభించాయి. వాకర్స్ జిల్లా - 201 వార్షిక ముగింపు సదస్సు (డిస్ట్రిక్ట్ కాన్ఫరెన్స్) సందర్భంగా ఆదివారం రాత్రి నిడదవోలు లయన్స్ ఆడిటోరియంలో కార్యక్రమం నిర్వహించారు. వాకర్స్ అంతర్జాతీయ అధ్యక్షుడు సుంకర రవీంద్ర, జిల్లా గవర్నర్ ఎస్.కృష్ణమూర్తి చేతులమీదుగా అధ్యక్షుడు తటవర్తి సుధాకర్, కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకరరావు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ మాజీ గవర్నర్లు ఆకి రామకృష్ణ, జివి.సుబ్బారావు, కర్రా జయసరిత, గంటా నర్సింహమూర్తి, కాగిత సూర్యనారాయణ పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు



కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ

తల్లిదండ్రుల చెంతకు బాలిక

పెనుగొండ :తల్లి మందలించిందని మనస్తాపానికి గురై ఇంట్లో నుంచి వెళ్లిపోయిన బాలికను పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఇరగవరం మండలం కంతేరు గ్రామానికి చెందిన బాలిక ఐశ్వర్య పెనుగొండ భాష్యం స్కూలులో తొమ్మిదో తరగతి చదువుతుంది. ఈ క్రమంలో సరిగా చదవడంలేదని ఐశ్వర్య తల్లి ఈ నెల 24వ తేదీన మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన బాలిక శనివారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం పాఠశాల అయిపోగానే పెనుగొండలో బస్సు ఎక్కి ద్వారకాతిరుమల వెళ్లిపోయింది. కుమార్తె ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు అదేరోజు సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు బాలిక కోసం గాలింపు చర్యలు చేపట్టారు. బాలిక ద్వారకాతిరుమలలో ఉందని తెలుసుకున్న పోలీసులు ఆదివారం సాయంత్రం తల్లిదండ్రులకు అప్పగించారు. సోమవారం ఉదయం బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు ఏలూరు జిల్లా, చింతలపూడి మండలం, రేచర్ల, కొమ్ముగూడెం గ్రామ కాపురస్తులైన వేగుంట గోపి గారి భార్య వేగుంట శిరీష నాకిచ్చిన సంజాయిషీపై తెలియచేయునది ఏమనగా,

నా క్లయింటు ది. 20-11-2023వ తేదీన ఉదయం 10.00 గంIIలకు తన చుIIగుII 341.33 లు స్థలములో ఉన్న ఆర్‌సిసి డాబా ఇంటికి సంబంధించిన దస్తావేజు 9243/2023 యొక్క లింక్ ఒరిజినల్ డాక్యుమెంట్ 980/1995 ను ఒక బ్యాగులో పెట్టుకొని కొమ్ముగూడెం నుండి వారి పని నిమిత్తం బైక్ మీద ఏలూరు రాగా, ఏలూరు వన్ టౌన్ పరిధిలోని చందన బ్రదర్స్ దగ్గరకు వచ్చేసరికి బైక్ సైడ్ హుక్‌కి తగిలించిన బ్యాగ్ కనపడలేదు. వచ్చిన దారి మార్గమున వెతికినను తన బ్యాగ్ కనిపించలేదు.

కావున నా క్లయింటుకి సంబంధించినటువంటి దస్తావేజు 9243/2023 యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ 980/1995 పై ఎవరైనను ఏవిధమైనటువంటి లావాదేవీలు జరిపినను అవి చెల్లనేరవు మరియు నా క్లయింటును బైండోవరు చేయజాలవు. సదరు బ్యాగు ఎవరికైనను దొరికిన యెడల మాకు తెలియపరిచిన మీకు తగిన బహుమతి ఇవ్వబడును. ఈక్రింది అడ్రసుకు సంప్రదించగలరు.

అడ్రస్: **తిగిరిపల్లి సుబ్బారావు,** అడ్వకేట్
డోర్ నెం. 25-13-10, Opp. జిల్లాపరిషత్
ఎన్.ఆర్.పేట, ఏలూరు
సెల్: 9440020815

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 754/2022

Between:
Borra Pushpavathi and others ...Plaintiffs
AND
4. Nanduri Satyanarayana, S/o. Kondayya, S.Illendlaparru, Penumantra Mandal, Relangi Post, W.G.Dist., ...Defendant

వాది తరఫున వేయించిన ప్రకటన

యిందుమూలంగా ప్రతివాదికి తెలియజేయునది ఏమనగా, పై నెంబరులో కోర్టు ద్వారా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సమన్లు పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసినారు. కావున ఈ పేపరు ప్రచురణ తేదీ నుండి 30 రోజులలోపు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, లాయరు గారి ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొన వలెను. లేనిచో మీ పరోక్షములో దావా విచారించబడునని యిందు మూలంగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

తణుకు **గుడిమెట్ల వీర్రెడ్డి**
27-11-2023 వాది తరపు అడ్వకేటు

ప్రకటన

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
E.P. 42/2022 in O.S. 228/2008

Between:
DHR/ వాదులు: బండి శ్రీరాములు (died)
బండి మీరాబాయి వగైరాలు
AND
JDR/ ప్రతివాది: సర్వశుద్ధి రమ, W/o. వెంకట రమణమూర్తి, C/o. కఠారి మూర్తిరాజు, 44 సంIIలు, హిందు, స్త్రీ, గృహిణి, డో.నెం. 2-4-9, 18వ వార్డు, డోలావారి వీధి, తణుకు, తణుకు JCJ.

పై నెంబరు దావా డిక్రీని అమలు పరిపించవలసినదిగా DHRs దాఖలు చేసుకున్న వారంటు గ్రంథము నందు JDR అయిన మీకు U/Or 21 Rule 22 CPC ప్రకారము ఎన్నిసార్లు నోటీసులు పంపంచినను అమలు జరగని కారణముగా Substitute of Service ద్వారా అమలు నిమిత్తము **ది. 5-12-2023 సంIIరం తేదీనకు వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం గంII 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకో వలెను. లేనిఎడల మీ పరోక్షమందు తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

//By Order//
SAMSON MERIPO
Advocate for DHRs, Tanuku
Cell: 9949990988

In the Court of the Senior Civil Judge, Tadepalligudem
E.P. No. 24/2022
O.S. No. 65/2007

Canara Bank (A Govt. of India undertaking) Bhimavaram, rep. by its Manager ...D.Hr/ Plaintiff

1) M/s. Lakshmi Packages, rep. by its Prop: L.T.Srinivasa Chakravarthy, D.no. 9-1A, Nallajerla, Nallajerla Mandal, W.G.Dist.,
2) T.Srinivas Chakravarthi, S/o. Kasi Visweswara Rao, aged 42, resident of Door No. 9-1A, Nallajerla, Nallajerla Mandal, W.G.Dist.,
3) Maddipati Satish Babu, S/o. Ratnaji Rao, aged 42, Gopalapuram, Gopalapuram Mandal, W.G.Dist.,
4) Maddipati Leela Kumari, W/o. Satish Babu, aged 39, resident of Gopalapuram, Gopalapuram Mandal, W.G.Dist., ...J.Drs/ Defendants

డి.హెచ్.ఆర్/వాది తరపున దాఖలు చేసిన ప్రకటన

పై నెంబరు దావాలో 1, 2 జె.డి.ఆర్స్/ ప్రతివాదులకు డి.హెచ్.ఆర్/ వాది కోర్టు ద్వారా ఆర్డర్ 21 రూల్ 22 నోటీసు ప్రాసెస్ బెటాలు కట్టినను 1, 2 జె.డి.ఆర్స్/ ప్రతివాదులు ఉద్దేశ్యపూర్వకంగా పుచ్చుకొనక కాలయాపన చేయుచున్నందున సదరు 1, 2 జె.డి.ఆర్స్/ ప్రతివాదులు **దివి. 30-11-2023 సంవత్సరం తేదీ ఉదయం 10 గంటల** నుండి పై కోర్టు వారి ఎదుట హాజరు కాగలందులకు మరియు 1, 2 జెడిఆర్స్/ ప్రతివాదులు తమ ఆక్షేపణలు తెల్పుకొనవలసినదిగాను యీ పేపరు ప్రకటన ద్వారా తెలియపర్చుడమైనది. అట్లు 1, 2 జెడిఆర్స్/ ప్రతివాదులు హాజరు కాని యెడల వార్ల పరోక్షమందు యీ ఇపి తీర్మానం కాబడగలదని యిందుమూలముగా తెలియపరచడమైనది.

పి.నరశింహం, అడ్వకేట్, భీమవరం
శ్రీ కాళ్ళకూరి కుసుమ హరనాధ్
తాడేపల్లిగూడెం అడ్వకేట్, తాడేపల్లిగూడెం
తేదీ:22-11-2023 సెల్:9849121863

ప్రకటన

In the Court of the Hon'ble 3rd Addl. District Judge, Bhimavaram
A.S. No. 8/2023

Appellant:
Kavuru Venkata Ramanjaneya Swamy
Respondents:
Mallula Ramachandra Rao & Others
20వ రెస్పాండెంట్ అడ్రసు:
Kothala Surya Kumari, W/o. Srinivas, D/o. Chintala Srinivasa Rao (late), R/o. Rampalli Cheruvu, Srungavruksham Village, Palakoderu Mandal, W.G.Dt., A.P.

ఈ పై నెంబరు Appeal లో ఆర్-20 రెస్పాండెంటు నోటీసులు అందుకొనకుండా కాలయాపన చేయుచూ వచ్చుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు **ది. 29-12-2023వ తేదీన వాయిదా వేసినారు. సదరు వాయిదా తేదీన గంII 10.30 నిIIలకు** కోర్టు వారి ముందు హాజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని ఎడల కోర్టు వారు పై నెంబరు Appeal ను మీ పరోక్షమున తీర్మానించబడును.

YERRA VENKATA NARASIMHA RAO
DATTALA WILLINGSTON
Advocates, Bhimavaram

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 345/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Kondeti Ramalakshmi and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. కొండేటి రామలక్ష్మి, W/o. సత్యం, హిందువు, స్త్రీ, 54 సంIIలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. తొంట శ్రీనివాసరావు, S/o. రామారావు, హిందువు, పురుషుడు, 48 సంIIలు, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులు లోగ మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 654/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Arepalli Venkataratnam and another

వాది తరుపున చేయించిన ప్రకటన

ప్రతివాదులు:
1. ఆరేపల్లి వెంకటరత్నం, S/o. ఆదినారాయణ, హిందువు, పురుషుడు, 56 సంIIలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. తొంట జ్యోతిలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, హిందువు, స్త్రీ, 43 సంIIలు, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారు ఆదేశముల ప్రకారము ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులు లోగ మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku-534211

ప్రకటన

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టులో
I.P. No. 13/2011

Between:
పిటీషనరు: పరిమి గోపీనాధం (died)
చిట్టూరి పాప
AND
రెస్పాండెంట్లు:
1) గుణ్ణం భాగ్యలక్ష్మి (died)
2) మేడపాటి ధనారెడ్డి

Proposed Respondents of Deceased 1st Respondent

3) పువ్వాడ సత్యన్నారాయణ, S/o. నారాయణమూర్తి, 60 సంIIలు, హిందు, పురుషుడు, వ్యాపారము, ముత్యాలవారి వీధి, పెద్ద వినాయకుని గుడి దగ్గర, వేల్పూరు, తణుకు JCJ.
4) పువ్వాడ మురళీకృష్ణ, S/o. సత్యన్నారాయణ, 35 సంIIలు, హిందు, పురుషుడు, ఉద్యోగము, సత్యన్నారాయణ గుడి వీధి, వేల్పూరు, తణుకు JCJ.

పై నెంబరు గ్రంథములో 1వ రెస్పాండెంటు చనిపోయినందున ఆమెకు వారసులు అయిన 3, 4 వారలను I.P. నందు 3, 4 రెస్పాండెంట్లుగా జేర్పించవలసినదిగా దాఖలు చేసిన I.A 7/2023 పిటీషను నందు Abatement ను Setaside చేయించమని దాఖలు చేసిన I.A 6/23 నందు I.P ని Reopen చేయించమని దాఖలు చేసిన I.A. 5/23 నందు మరియు L.R పిటీషను దాఖలు చేయిటలో జరిగిన 166 రోజులు Delay ను condone చేయించమని దాఖలు చేసిన I.A. 4/2023 నందు 3, 4 Proposed Respondents అయిన మీకు Substitute of Service ద్వారా నోటీసు అమలు నిమిత్తము **ది. 11-12-2023 సంIIరం తేదీనకు వాయిదా వేసినారు. ఆరోజు ఉదయం గంII 10.30 నిIIలకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

//By Order//
రాయసం రామభద్రుడు
పిటీషనర్ల తరుపు అడ్వకేట్, తణుకు

IN THE COURT OF THE 1ST ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
O.S. No. 105/2017

Between:
BANK OF INDIA
Madhura Nagar Branch
Kakinada. ...Plaintiff
and
K.S.V.V. DEENA DAYAL & OTHERS ...Defendants
3rd Defendant :
Kuchi Sai Teja,
S/o. K.S.V.V. Deena Dayal,
D.No. 1-80/1, Brahmin Street,
Recharla, Pentapadu,
West Godavari District.

పై నెంబరు దావాలో 3వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు మీ హాజరు నిమిత్తం **ది. 07-12-2023 సంII** తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆ రోజు **ఉదయం గం. 10-30 నిIIలకు** స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

పి. రామచంద్రరాజు, అడ్వకేట్
డో.నెం. 65-1-5/1, నరసన్న నగర్,
కాకినాడ. సెల్: 98497 22838

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
ఇ.ఎ. నెం. 1/2023
ఇ.పి. నెం. 56/2018
ఒ.యస్. నెం. 275/2013

బిట్వీన్:
గాదె కాశీవిశ్వనాధం -పిటీషనర్/ డిక్రీ హోల్డర్
మరియు
కందికొండ వెంకట నాగ శేష రవికుమార్ (died)
మరియు వగయిరాలు -రెస్పాండెంట్లు

పిటీషనరు దాఖలు చేసిన పబ్లికేషన్

పై నంబరు గల పిటీషన్‌లో ప్రపోజ్‌డ్ జెడిఆర్స్ అయిన 2 కందికొండ వెంకట నాగలక్ష్మి, W/o. వెంకట నాగ శేష రవికుమార్, శివాలయం దగ్గర, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరు జిల్లా మరియు 3. కందికొండ సాయిరామ్, S/o. వెంకట నాగ శేష రవికుమార్, శివాలయం దగ్గర, వట్లూరు, పెదపాడు మండలం, ఏలూరు జిల్లా అనువారలకు పై కోర్టులో **ది. 5-12-2023వ తేదీ ఉదయం 10.30 నిIIలకు** స్వయంగా గాని, లేదా ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేని ఎడల సదరు పిటీషన్ తమ పరోక్షమున విచారణ చేయుదురని ఇందుమూలముగా తెలియచేయుచున్నాను.

ఆవుల జగన్మోహనరావు
ఏలూరు **పుప్పాల రామకృష్ణ**
ది.27-11-2023 అడ్వకేట్స్, ఏలూరు

In the Court of the I Additioinal Junior Civil Judge, Tanuku
O.S. No. 274/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ...Plaintiff
VS
Thonta Chandrakala and another ...Defendants

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. తొంట చంద్రకళ, W/o. సూర్యనారాయణ, హిందువు, స్త్రీ, 38 సంIIలు, డో.నెం. 5-82/1, అడవిపాలెం, యలమంచిలి మండలం.
2. వేముల సూర్య వంశీధర్, S/o. చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, 42 సంIIలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 28-11-2023వ తేదీన ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, అట్లుకాని యెడల మీ పై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, ELURU
E.P.NO. 48/220
O.S.NO. 18/2014

Between:
Sri. Mulpuru Sri Krishna Vasudeva Vara Prasada Rao ...DECREE-HOLDER
VS
Vegunta Srinivasa Rao & 2 others ...JUDGEMENT-DEBTORS

NOTICE

JDR.No.1: Vegunta Srinivasa Rao, son of Late Purnachandra Rao, Employee, D.No.1-26, Appannaveedu Village. Hanuman Junction. Pedapadu Mandal.
J.D.R. No.2: Vegunta Niranjan Rao, son of Late Purnachandra Rao, Private Employee, D.No.1-26, Appannaveedu Village. Hanuman Junction. Pedapdu Mandal.
JDR No.3: Vegunta Rama Krishna Rao, son of Late Purnachandra Rao, Private Employee, D.No.1-26, Appannaveedu Village. Hanuman Junction. Pedapdu Mandal.

WHEREAS the DHR filed Execution application against the JDRS 1 to 3 for recovery of the decree in O.S.Nbo.18/2014 for sale of EP schedule property. The Honnourable court order notice to the JDRs under order Notice 21 Rule 54 C.P.C. Whereas the notice addressed to the JDRS in the above E.P. could not be served as last known address and the summons could not be served: Whereas the Honourable court ordered notice of the JDRs 1 to 3 in the above named JDRs by substituted service by way of publication.

You, are hereby called upon to appear in person or through Advocate before this Honurable court Eluru **on 06-12-2023 at 10-30 AM** and state your objections if any. Lest petition will be decided exparte.

DEVULAPALLI SREE RAM
Eluru **D.KRISHNA SASTRY**
Dt. 20-11-2023 Advocates for DHR